వాయిస్ టుడే

హైదరాబాద్
బుధవారం 9 సెప్టెంబరు 2026



# బీఆర్ఎస్ అహంకార వైఖరికి నిరసనగా దిష్టిబొమ్మల దగ్ధం

**దళిత స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని తక్షణమే తొలగించాలి**

**మక్తల్ అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకుల చావు డప్పు కార్యక్రమం**

ముక్తల్ సెప్టెంబర్ 8 వాయిస్ టుడే ప్రతినిధి: బీఆర్ఎస్ పార్టీ ఆది నుంచి దళితులపై వ్యతిరేక ధోరణిని ప్రదర్శిస్తూ వస్తోందని, దళితులకు పెద్దపీట వేయడాన్ని బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని, తాజాగా జరిగిన ఘటన మరోసారి దీన్ని రుజువు చేస్తుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. దళిత స్పీకర్ పై టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని కనీసం ఆ పార్టీ నాయకులు వారి అధ్యక్షుడు ఖండించడం లేదని, ఇందుకు నిరసనగా ఆ నాయకుల దిష్టిబొమ్మలతో మక్తల్ అంబేద్కర్ చౌరస్తాలో చావు డబ్బుల కార్యక్రమంతో అంతక్రియలు నిర్వహించారు. వెంటనే వారిని పదవుల్లోంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... దళిత ముఖ్యమంత్రి హామీ ఇచ్చి హామీని తుంగలోకి తొక్కిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హనుమంతు, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, పట్టణ అధ్యక్షులు ఏ .రవికుమార్ మున్సిపల్ సభ్యులు కర్రెమ్ మహేష్, రహీం పటేల్ ,సరిత గోవిందరావు, శ్రీవిద్యా నీల గౌడ్, మంజూరు ఇలాహి, నీలప్ప ముదిరాజ్ ,శంకర్ , మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వల్లంపల్లి లక్ష్మణ్ , శంషుద్దీన్, హుస్సాముద్దీన్, నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు సాయి ఫైనాన్స్ శ్రీనివాసులు, నారాయణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్, సురేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మమ్మద్ ఫయాజ్ ,ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గం అధ్యక్షులు మొహమ్మద్ అఫ్రోజ్, బహదూర్ , అంజప్ప, ఫిరోజ్, . నాదర్ , నవీద్ పాషా, ప్రవీణ్ నరసింహ, కృష్ణ, డాక్టర్ నరసింహ తదితరులు నాయకులు పాల్గొన్నారు



# ముదిగొండలో కాంగ్రెస్ నిరసన విజయవంతం
## కాంగ్రెస్ నాయకుడు బట్టు బసవయ్య ప్రకటన

ముదిగొండ మండలం సెప్టెంబర్ 8 వాయిస్ టుడే : తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ముదిగొండలో దిష్టిబొమ్మ దహనం విజయవంతం చేసిన న్యూ లక్ష్మీపురం కాంగ్రెస్ శ్రేణులకు నాయకుడు బట్టు బసవయ్య కృతజ్ఞతలు తెలిపారు..తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ పీసీసీ, డీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు ముదిగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపూడి బుచ్చిరామయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన దిష్టిబొమ్మ దహన కార్యక్రమం విజయవంతమైంది. ఈ నిరసన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకుడు బట్టు బసవయ్య నేతృత్వంలో న్యూ లక్ష్మీపురం గ్రామం నుండి కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా బట్టు బసవయ్య మాట్లాడుతూ పార్టీ పిలుపును గౌరవించి, ఎండను సైతం లెక్కచేయకుండా తరలివచ్చి నిరసనను విజయవంతం చేసిన న్యూ లక్ష్మీపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్యకర్తల క్రమశిక్షణ, ఐకమత్యమే కాంగ్రెస్ పార్టీకి అసలైన బలమని, రాబోయే రోజుల్లో ఎలాంటి విభేదాలు లేకుండా అందరం కలిసికట్టుగా పనిచేసి న్యూ లక్ష్మీపురంలో కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల సేవాదళ్ అధ్యక్షుడు ఊరుకొండ రాజు, మాజీ కిసాన్ సెల్ అధ్యక్షుడు కొట్టే శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు గడ్డం బాబు గౌడ్, మాజీ ఉప సర్పంచ్ వెలటూరి మైసయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు పల్లెపొంగు రమేష్, సీనియర్ నాయకులు సయ్యద్ నాగుల్ మీరా, కన్నోజు నాగాచారి, వాకదాని రాంబాబు, యలమద్ది ప్రశాంత్, అల్లాడి వెంకన్న గౌడ్, గండు సురేష్, ఊరుకొండ వెంకటేశ్వర్లు, పేరం గోపి, యలగందుల గోపి, కోరట్ల శివ, మాదాల రమేష్ మరియు న్యూ లక్ష్మీపురం కాంగ్రెస్ కార్యకర్తలు మండల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గణేష్ మండపాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

**నిబంధనలు పాటిస్తూ ప్రశాంతంగా**
**ఉత్సవాలు నిర్వహించాలి: సీఐ హన్మంతు**

**ప్రతి మండపానికి సంబంధిత అధికారుల అనుమతి తప్పనిసరి**



జహిరాబాద్ వాయిస్ టుడే , సెప్టెంబర్ 08: గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించాలని హ ద్నూర్ సర్కిల్ సీఐ హన్మంతు గణేష్ మండపాల నిర్వాహకులకు సూచించారు. మంగళవారం ఝరాసంగం పోలీస్ స్టేషన్‌లో ఝరాసంగం మండలంలోని గణేష్ మండపాల నిర్వాహకులతో సీఐ హన్మంతు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ హన్మంతు మాట్లాడుతూ.. గణేష్ మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు ముందుగానే అవసరమైన అనుమతులు పొందాలని తెలిపారు. మండపాల ఏర్పాటు సమయంలో విద్యుత్ తీగలు, విద్యుత్ పరికరాలు, జనరేటర్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అగ్ని ప్రమాదాలకు అవకాశం లేకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండపాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు.

# అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అవమానించడం దుర్మార్గం

**మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే:**

**మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు**



మిర్యాలగూడ సెప్టెంబర్ 8 (వాయిస్ టుడే ): మిర్యాలగూడ: తెలంగాణ అసెంబ్లీలో పార్టీ మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డితో పాటు శాసన మండలి సభ్యులను అవమానించేలా వ్యవహరించిన తీరును నిరసిస్తూ మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు గారి ఆధ్వర్యంలో పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. మిర్యాలగూడ రెడ్డి కాలనీలోని పార్టీ కార్యాలయంలో మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో సమావేశమై అసెంబ్లీలో జరిగిన ఘటనను తీవ్రంగా ఖండించారు. అనంతరం పార్టీ కార్యాలయం నుంచి సాగర్ రోడ్డులోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి, అక్కడ వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజల సమస్యలను ప్రస్తావించేందుకు అసెంబ్లీకి వెళ్లిన మహిళా ప్రజాప్రతినిధులను అవమానించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. మహిళలను గౌరవిస్తామని చెప్పే కాంగ్రెస్ ప్రభుత్వం, తన చర్యల ద్వారా మహిళా ప్రజాప్రతినిధుల పట్ల తన వైఖరిని బయటపెట్టిందని విమర్శించారు. మహిళా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు జరిగిన అవమానంపై ప్రభుత్వం వెంటనే స్పందించి క్షమాపణ చెప్పాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడే వరకు పార్టీ మహిళా విభాగం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తిప్పన విజయసింహారెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దుర్గంపూడి నారాయణరెడ్డి, ధనావత్ చిట్టిబాబు నాయక్, అమరావరపు తిరుమలేష్ బైరం సంపత్, ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి , అన్నభీమోజు నాగార్జున చారి,పాలుట్ల బాబయ్య, మట్టపల్లి సైదయ్య యాదవ్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, ఎండి ఇలియాస్ ఖాన్ , పెద్ది శ్రీనివాస్ గౌడ్ ,ఎండి మగ్ధుం భాష ,చౌగని బిక్షం గౌడ్, ఎండి. మాజిద్ , మాలావాత్ రవీందర్ నాయక్, పోకల రాజు, విక్టర్, గుడిసె దుర్గ ప్రసాద్, ప్రసాద్, జాని, భీమ్లా నాయక్, రాబర్ట్, మారుతి వెంకట్ రెడ్డి, పెండ్యాల పద్మావతి ,ధూళిపాల కళావతి ,కుర్ర చైతన్య, సహనాజ్ బేగం, రూక్షాన, పెరుమాళ్ళ ధనమ్మ, చిత్ర0 ఉమా, కోదాటి రమ, నాయక్ ,దీపిక, జానకమ్మ, రజిని, అరుణ, సునీత, హాతిరాం నాయక్ ,బారెడ్డి అశోక్ రెడ్డి ,జెరిపోతుల రాములు గౌడ్, ధనావత వెంకటేశ్వర్లు నాయక్, కట్ట మల్లేష్ గౌడ్, సైదా నాయక్, రమేష్ నాయక్, మండల్ సైదాచారి, ఎర్రమళ్ళ దినేష్, సిరసనగండ్ల ఈశ్వర చారి, ఎలుగుబెల్లి నాగరాజు, వినోద్ నాయక్, కొండారపు నాగేశ్వరరావు, దైవ సత్యం, దైద వెంకటేష్, భూక్య రాంబాబు,మాలి రేణుక, బంటు కాత్యాయని, గంటా శ్రావణ్ రెడ్డి , మహిళలు పెద్ద సంఖ్యలోలి పాల్గొన్నారు.



# 1000 రోజుల పాలనలో ప్రజలకు తీవ్ర నష్టం

**హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం: చిట్టెం రామ్మోహన్‌రెడ్డి**

నారాయణ పేట జిల్లా : మక్తల్ పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వారం రోజులుగా కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనలో ప్రజలకు జరిగిన నష్టాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రజలకు తెలియజేస్తున్నామని తెలిపారు...

ప్రజలను తెలియపర్చడం ప్రతిపక్షానికి నచ్చడం లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు. రోడ్లు, భవనాలు తదితర అభివృద్ధి పనులు శిలాఫలకాలకే పరిమితమయ్యాయని విమర్శించారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించినప్పటికీ, అందుకు అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచకపోవడంతో నిత్యం బస్సుల్లో మహిళలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మహిళలకు స్కూటీలు, నెలకు రూ.2 వేల ఆర్థిక సాయం వంటి హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. వృద్ధుల పింఛన్లు పెంచుతామని చెప్పి ఇప్పటివరకు పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు.వ్యవసాయానికి 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ప్రస్తుతం ఆ హామీని విస్మరించిందని రామ్మోహన్‌రెడ్డి ఆరోపించారు. గత మూడు రోజులుగా పలు గ్రామాల్లో రైతులు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని కోరుతూ ధర్నాలు చేస్తున్నారని తెలిపారు. రైతులకు వెంటనే 24 గంటల విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు.ఐదు ఎకరాలు ఉన్న రైతుకు కూడా పరిమితంగా మాత్రమే రైతు భరోసా అందుతోందని, రైతు కూలీలకు రూ.12 వేల సాయం చేస్తామని చెప్పినా అమలు చేయలేదని విమర్శించారు. వరి పంటకు రూ.500 బోనస్, రుణమాఫీ వంటి హామీలను కూడా పూర్తిస్థాయిలో నెరవేర్చలేదని ఆరోపించారు.నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన అన్నారు. జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పి ఉద్యోగాలు ఇవ్వలేదని విమర్శించారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించామని పేర్కొన్నారు.

# మట్టి నమూనాల సేకరణ



రాయికల్ ( వాయిస్ టుడే): పొలాస పరిశోధన స్థానం దత్తత గ్రామం రాయికల్ మండలం ఆలూరు గ్రామంలో ప్రాథమిక సర్వేను పొలాస పరిశోధన శాస్త్రవేత్తలు డా. పి. రవి,డా. కే. స్వాతి, డా. వై. స్వాతి వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థుల ద్వార గ్రామములో నిర్వహించారు . ఈ కార్యక్రమములో విద్యార్థులు గ్రామ ప్రజల వద్దకు రైతుల వివరాలను సేకరించారు అనంతరం మట్టి నమూనా పరీక్ష ఫలితాలను తెలిపారు వరికి ప్రత్యామ్నాయంగా ఉల్లి విత్తనాలను గ్రామ రైతులకు అందచేసారు.ఈ కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం పొలాస నుండి శాస్త్రవేత్తలు డా. పి రవి,డా. కే. స్వాతి, డా. వై. స్వాతి, గ్రామ సర్పంచ్ స్వామి , రైతులు రాంరెడ్డి , రాజు లక్ష్మినారాయణ ఆదిరెడ్డి, శేఖర్ మల్లారెడ్డి గారు పాల్గొన్నారు.



# రాయికల్ బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

రాయికల్( వాయిస్ టుడే): కాంగ్రెస్ ప్రభుత్వం నిన్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే లను ఎంఎల్ సి లను అక్రమంగా అసెంబ్లీ కు రానియ్యకుండ పోలీసు లను పెట్టి అక్రమంగా అడ్డుకున్న నేపథ్యం లో బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ముట్టడి సందర్భంగా రాయికల్ పోలీసులు బీఆర్ఎస్ మండల మరియు పట్టణ అధ్యక్షులు బర్కం మల్లేష్ , ఎలిగేటి అనిల్ , మండలడ పట్టణ కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి నాయకులు కొయ్యడి మహిపాల్ రెడ్డి, జకిలేటి హరీష్ రావు, మహేష్ గౌడ్ లను ముందస్తు పోలీసు స్టేషన్ లో నిర్బధించి వదిలేశారు

# వెయ్యి రోజుల కాంగ్రెస్ దగా పాలనపై నియోజకవర్గ వ్యాప్తంగా గులాబీ సైన్యం పోరాటం

భద్రాచలం, సెప్టెంబర్ 08: వెయ్యి రోజుల కాంగ్రెస్ దగా పాలనకు వ్యతిరేకంగా భద్రాచలం నియోజకవర్గ వ్యాప్తంగా వారం రోజులపాటు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమాలపై నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి రావులపల్లి రాంప్రసాద్, నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు మానే రామకృష్ణ మాట్లాడారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...

– వెయ్యి రోజుల కాంగ్రెస్ దగా పాలనపై నియోజకవర్గ వ్యాప్తంగా గులాబీ సైన్యం వారం రోజులపాటు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించిందన్నారు.

– రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం కాదు.. రాక్షస పాలన నడుస్తోంది అని విమర్శించారు.

– రాహుల్ గాంధీ బ్లాక్ టీషర్ట్ వేసుకొని పార్లమెంట్‌కు వెళ్లవచ్చు.. కానీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్ల టీషర్టు, నల్ల చీరలు ధరించి అసెంబ్లీకి వెళ్లకూడదా? అని ప్రశ్నించారు.

– అసెంబ్లీ బయట ప్రతిపక్ష ఎమ్మెల్యేలను అడ్డుకోవడం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారని తీవ్రంగా విమర్శించారు.

– బీఆర్ఎస్ నేత తాతా మధు అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.

– ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతున్న ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై దాడులు చేయడం సిగ్గుచేటని అన్నారు.

– భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు అభివృద్ధి కోసం పార్టీ మారానని చెప్పారని, ఇప్పటివరకు నియోజకవర్గంలో ఏం అభివృద్ధి చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

– భద్రాచలం నుంచి వాజేడు వరకు రోడ్లపై కనీసం తట్ట మట్టి కూడా పోయలేదని విమర్శించారు.



– భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి రామాలయ అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

– ప్రతిరోజూ వేలాది ఇసుక లారీల రాకపోకల ద్వారా వస్తున్న ఆదాయం ఎవరి ఖాతాలోకి వెళ్తుందో ప్రభుత్వం స్పష్టం చేయాలని ప్రశ్నించారు.

– తాళ్లపేరు ప్రాజెక్టు కుడి కాలువ, ఎడమ కాలువ పూడికతీత పనులను ఎందుకు ప్రారంభించలేదో ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

– భద్రాచలం నియోజకవర్గ ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ఎమ్మెల్యే అధికారాన్ని ఆస్వాదిస్తున్నారని విమర్శించారు.

– కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేంత వరకు గులాబీ సైన్యం ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

– 6 గ్యారంటీలు, 420 హామీలు అమలు చేయాల్సిందే అని డిమాండ్ చేశారు.

**గులాబీ సైన్యానికి అభినందనలు**

వెయ్యి రోజుల కాంగ్రెస్ దగా పాలనకు వ్యతిరేకంగా వారం రోజులపాటు నియోజకవర్గ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను విజయవంతం చేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా విభాగం నాయకులు, యువజన విభాగం నాయకులు, అభిమానులకు వారు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

ఈ పోరాటం ఇక్కడితో ఆగదని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ పాత్రికేయుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆకోజు సునీల్ కుమార్, కోటగిరి ప్రమోద్ కుమార్, రేపాక పూర్ణచంద్రరావు, వార్డు మెంబర్ కావూరు గోపి, తుమ్మలపల్లి ధనేశ్వరరావు, కొల్లం జయ ప్రేమ్ కుమార్, అయినవోలు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**